స్త్రీనిధిపై సమీక్షా సమావేశం



మాట్లాడుతున్న జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు

నర్సాపూర్, జూన్ 15: నర్సాపూర్‌లోని మండల సమాఖ్య కార్యాలయంలో సీసీలు, ఏపీఎంలతో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షలో బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, సంస్థాగత నిర్మాణం, ఎంటర్‌ప్రైజెస్, ఫాం, ఇతర సెర్ప్ కార్యక్రమాలపై సమీక్షించారు. కార్యక్రమంలో ఏపీఎం గౌరీశంకర్, సీసీలు దేవీ సింగ్, ఆంజనేయులు, రవీందర్, భాగ్య, ప్రవీణ, అకౌంటెంట్ మల్లేశం, ఆపరేటర్ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నల్ల పోచమ్మకు బండ్ల ఊరేగింపు

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 15: జిల్లా కేంద్రంలోని నల్లపోచమ్మ ఆలయంలో ఆదివారం సాయంత్రం బండ్ల ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తలు లింగారెడ్డి, మలాల రెడ్డి, రాంరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

శివ్వంపేట, జూన్ 15: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం మండలంలోని మగ్దుంపూర్‌లో లయన్ డాక్టర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, పలు పరీక్షలు చేసి, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు శ్రీనివాస్, రాజశేఖర్, మాజీ జడ్పీటీసీ లక్ష్మీకాంతారావు, మాజీ సర్పంచ్ సోము అశోక్ పాల్గొన్నారు.

పంచాయతీ భవనానికి రోడ్డు వేయండి

పాపన్నపేట, జూన్ 15: మండలంలోని డాక్య పంచాయతీ భవనానిక రోడ్డు మంజూరు చేయాలని ఎంపీడీవో సబ్రమణ్యంకు మాజీ సర్పంచ్ హీరాలాల్ శనివారం వినతి పత్రం అందజేశారు. పంచాయతీ భవనానికి కొన్నేండ్ల నుంచి ప్రైవేట్ దారి వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల ఆ దారిని బండరాళ్లతో ఒక వ్యక్తి మూసేశాడన్నారు. అధికారులు స్పందించి కొత్త రోడ్డు మంజూరు చేయాలని కోరారు.

అక్రమంగా మట్టి రవాణా

శివ్వంపేట, జూన్ 15: మండలంలోని గూడురు గ్రామ శివారులోని నాగచెరువులోంచి అక్రమంగా వందల ట్రిప్పుల మట్టిని ట్రాక్టర్లతో తరలిస్తున్నారని స్థానిక రైతులు ఆరోపించారు. అధికారులకు విషయం తెలిపినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా మట్టి రవాణాను నిలిపివేయాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS for SALE
Peram
దుండిగల్ ORR ప్రక్కన HMDA, RERA Approval కలిగి ఉన్న బల్క్ కట్టుకోవడానికి అనువైన లేఅవుట్ ప్లాట్లు అమ్మబడును రిలవు.
బ్యాంక్ లోన్ సదుపాయం కలదు.
గమనిక: ఈ లేఅవుట్ చుట్టుప్రక్కల గేటెడ్ కమ్యూనిటీ హౌసింగ్, విల్లాస్ ఉన్నవి. మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
Trendz apartments, Gachhibowli
9849 162 168

REAL ESTATE
★హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, కోదాడ పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు, ప్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా & డెవలప్ చేసి ఇవ్వాలన్నా సంప్ర: 9133915599, 7995912999.
NT-16-All

WANTED
★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTc X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

WANTED
★Skills Required: Languages: English, Hindi, Ms Office, Word, Excel. Qualification: Graduation. Work Location: Sangareddy, Salary : 15,000/-. If interested, WhatsApp On: 7042239999, 9502187777
NT-328231

LOST
★I, BAIRI SHIVAJI, S/o. Yellaiah, R/o. H.No. 4-90, Tenugupalli-Gouravelli Village, Akkannapet Mandal, Siddipet District. I have Lost My Original Passport bearing No. Z7381078 while travelling from Malapalli Village to Husnabad by bike on 10-06-2024. If anybody found, please Contact: +91 99483 19127.
NT-328369

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ముగిసిన ధాన్యం కొనుగోళ్లు

- జిల్లాలో 410 కొనుగోలు కేంద్రాల్లో ప్రక్రియ పూర్తి
- 73,492 మంది రైతుల నుంచి 2,84,153 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో రూ.613 కోట్లు జమ

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ధాన్యాన్ని కాంటా వేస్తున్న రైతులు

మెదక్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యం సేకరణ పూర్తయ్యింది. ఈ సీజన్‌లో 2,61,933 ఎకరాల్లో వరి సాగైంది. 4.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు రావచ్చని అధికారులు అంచనా వేశారు. దీంతో ధాన్యం సేకరణకు జిల్లాలో 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో 108 కేంద్రాలు ఐకేపీ, 302 కేంద్రాలు పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. 70,821 మంది రైతుల నుంచి రూ.625 కోట్ల విలువైన 2,84,153 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ఈ ధాన్యాన్ని రైస్‌మిల్లులకు పంపించారు. ఇప్పటికే 70,821 మంది రైతులకు రూ.613.76 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశారు. మిగతా 2671 మందికి రూ.12.23 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కూడా త్వరలో రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు సివిల్ సప్లయ్ డీఎం హరికృష్ణ తెలిపారు. కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ డీఎం హరికృష్ణ, డీఎస్‌వో బ్రహ్మరావు కొనుగోలు కేంద్రాలను సందర్శించి, ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.

ఇబ్బందుల్లేకుండా ధాన్యం సేకరణ

జిల్లాలో 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని సేకరించాం. ఇప్పటికే 70,821 మంది రైతుల ఖాతాల్లో రూ.613.76 కోట్లు జమ చేశాం. ఇంకా రూ.34 కోట్లు త్వరలోనే జమ చేస్తాం.

- జి.వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్, మెదక్

స్కూళ్ల పూర్వ వైభవానికి 'బడి' బాట

చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్నకలెక్టర్

- మిషన్ భగీరథ ఇంటింటి సర్వే సేకరణ త్వరగా పూర్తి చేయాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్‌రూరల్, జూన్ 15: ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావడం, విద్యార్థుల నమోదు శాతం పెంచడమే లక్ష్యంగా బడిబాటను నిర్వహిస్తున్నామని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం మెదక్ మండలంలోని మాక్తాభూపతిపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బాడిబాట, మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను కలెక్టర్ పరిశీలించారు. బడిబాటలో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ఒక సామాజిక అవసరమన్నారు. మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ట్యాబ్ ఎంట్రీని పరిశీలించి, సమగ్ర వివరాలను లబ్ధిదారుల నుంచి సేకరించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌కు సూచించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1,60,918 ఇండ్లకు 99,206 ఇండ్లలో ఇప్పటికే సర్వే పూర్తియ్యిందన్నారు. కలెక్టర్‌తో డీఈవో రాధాకిషన్, ఎంఈవో నీలకంఠం, ఎంపీవో ప్రశాంత్ సుదర్శన్‌మూర్తి, ఉపాధ్యాయులు ఉన్నారు

సర్కారు బడుల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ

రామాయంపేట: కోనాపూర్ బడిలో పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

రామాయంపేట, జూన్ 15: గొప్ప చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని హెచ్ఎం ఐరేని రవీందర్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కోనాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వరి, నాగేశ్వర్‌రావు ఉన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట, జూన్ 15: మండలంలోని నస్కల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను ఎంపీపీ సిద్ధిరాములు అందజేశారు. ఉపాధ్యాయులు రజిని, సంధ్య, మన్మధ, డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంజీవ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సుమలత తదితరులు ఉన్నారు.

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో..

టేక్మాల్, జూన్ 15: మండలంలోని మాల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో టేక్మాల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 47 మంది విద్యార్థులకు పెన్సిళ్లు, పెన్నులు, నోటు పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం విశ్వనాథం, టీయూడబ్ల్యూజేఐజేయూ మండల అధ్యక్షుడు బోయిని యాదయ్య, గౌరవ అధ్యక్షుడు ఆనంద్ కుమార్, కొండ రమేశ్, భాగయ్య, కృష్ణ, హెచ్ఎం సహదేవ్, టీచర్లు అమీరొద్దీన్, దుర్గయ్య, నరేశ్, పంచాయతీ కార్యదర్శి అనిత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టేక్మాల్‌లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రెస్ క్లబ్ సభ్యులు

నిజాంపేట: నస్కల్‌లో పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ సిద్ధిరాములు

గోవుల అక్రమ రవాణాను అడ్డుకోవాలి



నర్సాపూర్: గోవులను తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్న బీజేవైఎం నాయకులు

నర్సాపూర్, 15 జూన్: మండలంలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో గోవులను తరలిస్తున్న వాహనాన్ని బీజేవైఎం నాయకులు శనివారం అడ్డుకున్నారు. బక్రీద్ సందర్భంగా గోవులను తరలిస్తున్నారనే సమాచారంతో జాతీయ రహదారిపై అధికారులు చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

గోవధ నిషేధ చట్టాలను కఠినంగా అమలు చేయాలి

వెల్దుర్తి, జూన్ 15: గోవధ చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరుతూ వీహెచ్‌పీ మండల శాఖ అధ్యక్షుడు చంద్రకాంత్ ఆధ్వర్యంలో తహసీల్దార్ తులసీరాం, ఎస్సై నవతకు నాయకులు గణేశ్, శ్రీనివాస్, నవీన్, నరేశ్ వినతిపత్రం అందజేశారు.

జల్సాలకు అలవాటు పడి కన్నవారిని కడతేర్చి

కేసు వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకట్‌రెడ్డి పక్కన సీఐ జాన్‌రెడ్డి, ఎస్సై పుష్పరాజ్

- తల్లిదండ్రులను చంపిన కసాయి కొడుకు
- జంట హత్యల మిస్టరీని ఛేదించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ వెంకట్‌రెడ్డి

నర్సాపూర్, జూన్ 15: డబ్బుల కోసం తల్లిదండ్రులను చంపి, ఆ తర్వాత పెట్రోల్ పోసి కాల్చేశాడు ఓ కిరాతక కొడుకు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సీఐ జాన్‌రెడ్డి, ఎస్సై పుష్పరాజ్‌లతో కలిసి నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ శనివారం వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం సాదుల్‌నగర్ గ్రామానికి చెందిన నర్సమ్మ(70), కిష్టయ్య(75) దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఇందులో ఒక కుమారుడు మృతి చెందాడు. గతంలో వారికి సంబంధించిన 23 గుంటల భూమిని అమ్మగా వచ్చిన డబ్బులను కుటుంబ సభ్యులు రూ.4 లక్షల చొప్పున తీసుకుని, మిగతా రూ.50 వేలు వారి కూతురికి ఇచ్చారు. కుమారుడైన చాకలి లక్ష్మణ్‌కు వచ్చిన వాటా రూ.4 లక్షలతో గతంలో ఫైనాన్స్‌లో తీసుకున్న కారు రుణం కట్టాడు. జల్సాలకు అలవాటు పడ్డ లక్ష్మణ్ పలుమార్లు ఇంకా డబ్బులు కావాలని అడుగగా, వారి తల్లిదండ్రులు అడపాదడపా డబ్బులిచ్చారు. మళ్లీ కావాలని అడగగా, తమ వద్ద డబ్బుల్లేవని తెగేసి చెప్పారు. డబ్బులివ్వక పోవడంతో తల్లిదండ్రులుపై కోపం పెంచుకుని, వారిని ఎలాగైనా మట్టుబెట్టాలని, వారి డబ్బు, బంగారు ఆభరణాలు కాజేయాలని పథకం పన్నాడు. ఇంటికి కారు ఫైనాన్స్ వారు వచ్చారని తల్లి చెప్పింది. ఇదే సరైన సమయమని భావించి బొంతపల్లిలో కిరాయికి ఉంటున్న లక్ష్మణ్ సాదుల్‌నగర్ వెళ్లి తల్లిదండ్రులను ఒప్పించి మే 18న తీసుకొచ్చాడు. అదే రోజు వారిని చంపుదామనుకున్నాడు. 19న వారిని మళ్లీ డబ్బులు అడగగా నిరాకరించారు. ఈ విషయంలో లక్ష్మణ్‌కు, తల్లిదండ్రులకు గొడవ జరిగింది. దీంతో లక్ష్మణ్ వారు పడుకున్న తరువాత ఇరువురిని గొంతు నులిమి హత మార్చాడు. అతని తల్లి కిష్టమ్మ వద్ద గల మూడు తులాల బంగారు ఆభరణాలు తీసుకుని రెండు మృతదేహాలను అదే రాత్రి కారులో వేసుకుని నర్సాపూర్‌లోని చెరువు కట్ట కింద పొదల్లో వేసి, పెట్రోల్ పోసి తగలబెట్టాడు. కొన్ని రోజుల తర్వాత సొంత గ్రామస్తులు మీ తల్లిదండ్రులు కనబడటం లేదని నిలదీయగా, తానే చంపేశానని నేరం ఒప్పుకున్నాడు. అప్పటికే మెదక్, పక్క జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీఐ జాన్‌రెడ్డి, ఎస్సై పుష్పరాజ్ ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు ఉపేందర్, శ్రీకాంత్, పోచయ్య లుక్‌ఔట్ నోటీసులు అంటించారు. వీటిని చూసిన సాదుల్‌నగర్ గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో లక్ష్మణ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని వివరాలు రాబట్టారు.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి

అల్లాదుర్గం: సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై ప్రవీణ్‌రెడ్డి

పెద్దశంకరంపేట, జూన్ 15: పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై శంకర్ అన్నారు. శనివారం పెద్దశంకరంపేట పోలీస్ స్టేషన్‌లో హిందూ, మైనార్టీ పెద్దలతో కలిసి పీస్ కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు. బక్రీద్‌ను పురస్కరించుకుని సోదరభావంతో ఉండాలన్నారు. ప్రభుత్వం నిషేధించిన గోవధ జరుగకుండా ముస్లింలు చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎంపీటీసీ వీణా సుభాశ్‌గౌడ్, నాయకులు నారాగౌడ్, రాజేందర్‌గౌడ్, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

అల్లాదుర్గం, జూన్ 15: బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై ప్రవీణ్‌రెడ్డి సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.

రూ.50 వేల ఎండు గంజాయి పట్టివేత

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన ఎక్సైజ్ పోలీసులు

నర్సాపూర్, జూన్ 15: మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామం డీఆర్ఎస్ వేర్‌హౌస్ పారిశ్రామిక పరిశ్రమ వద్ద ఒడిషా రాష్ట్రానికి చెందిన అక్షయ్‌నాయక్ వద్ద 520 గ్రాముల ఎండు గంజాయి లభించిందని డిస్ట్రిక్ టాస్క్ ఫోర్స్ సీఐ నరేందర్ తెలిపారు. సదరు వ్యక్తిని అరెస్ట్ చేసి, తదుపరి విచారణకు నర్సాపూర్ ఎస్‌హెచ్‌వో పద్మకు అప్పగించారు. ఈ గంజాయి విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నరేందర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు విక్రయించడం, సేవించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. దాడుల్లో ఎస్సై బాలయ్య, హెడ్ కానిస్టేబుళ్లు చంద్రయ్య, ఎల్లయ్య, రాజు, నరేశ్, హరీశ్, రవి, సిబ్బంది పాల్గొన్నారు.

గోవధను అరికట్టాలి

వినతిపత్రం అందజేస్తున్న బిజేవైఎం నాయకులు

కౌడిపల్లి, జూన్ 15: గోవుల అక్రమ రవాణా, గోవధను అరికట్టాలని కౌడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రంజిత్‌రెడ్డికి బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజేందర్, నాయకుడు కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ర్యాంకులు

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

చెన్నాపూర్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే

శివ్వంపేట, జూన్ 15: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ర్యాంకులు వస్తున్నాయని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చెన్నాపూర్ ప్రాథమిక పాఠశాలలో బడిబాటలో భాగంగా విద్యార్థులకు ఎమ్మెల్యే అక్షరాభ్యాసం చేయించి, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నదన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, ఎంఈవో బుచ్యానాయక్, కోఆప్షన్ సభ్యుడు లాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, యాదాగౌడ్, ఏనుగు అశోక్‌రెడ్డి, చంద్రకళ శ్రీశైలంయాదవ్, మర్రి మహేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూళ్లలో ప్రవేశాలకు ఎంపికలు

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 15: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లోని స్పోర్ట్స్ స్కూళ్లల్లో 4వ తరగతిలో ప్రవేశాలకు మండల, జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడాల అధికారి నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి ఎంపికలు ఈనెల 21 నుంచి 25వ తేదీ వరకు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో పీడీలు, పీఈటీలు నిర్వహిస్తారన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఈనెల 28, 29వ తేదీల్లో జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ అవుట్ డోర్ స్టేడియంలో జిల్లాస్థాయి ఎంపికల్లో పాల్గొంటారన్నారు. 4వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులు 1 సెప్టెంబర్ 2015 నుంచి 31 ఆగష్టు 2016 మధ్య జన్మించి, 3వ తరగతి ఉతీర్ణులై ఉండాలన్నారు. ఎంపికైన విద్యార్థులు ఆధార్‌కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్ తీసుకురావాలని సూచించారు. కుల ధ్రువీకరణ పత్రంతో పాటు 5 లెటెస్ట్ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తెచ్చుకోవాలన్నారు. జిల్లాస్థాయిలో జరిగే పోటీల్లో 20 మంది బాలురు, 20 మంది బాలికలను ఎంపిక చేసి, జూలై 8, 9వ తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపికలకు పంపుతామన్నారు. మిగతా వివరాలకు 93473 44440, 949359388 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

రైతులకు దీర్ఘకాలిక రుణాలు అందజేత



దంతెపల్లి రైతుకు దీర్ఘకాలిక రుణ చెక్కును అందజేస్తున్న చైర్మన్, సీఈవో

రామాయంపేట, జూన్ 15: అర్హులైన రైతులకు సొసైటీ నుంచి దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నామని రామాయంపేట పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, సీఈవో పుట్టి నర్సింహులు అన్నారు. శనివారం సొసైటీ పరిధిలోని దంతెపల్లి గ్రామానికి చెందిన మేగావత్ చందర్‌నాయక్‌కు రూ.7,12,500 పౌల్ట్రీ రుణ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయంపేట సొసైటీలోని రైతులు తమ భూములపై పంట రుణాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారికి సొసైటీ నుంచి ట్రాక్టర్లు, పౌల్ట్రీ, డెయిరీ రుణాలు అందజేస్తామన్నారు. రైతులకు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నామన్నారు.

విద్యా సదస్సును జయప్రదం చేయాలి

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 15: గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సదస్సును విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగయ్య, వెంకట్రాంరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో మాట్లాడారు. టీపీటీఎఫ్ అధికార మాసపత్రిక ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకుడు ప్రకాశ్‌రావు ఉద్యోగ విరమణ సందర్భంగా గజ్వేల్‌లోని మహతి ఆడిటోరియంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సులో టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అశోక్ కుమార్, నాగిరెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొండల్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

కస్తూర్బాలో బాలికల విద్యా దినోత్సవం

ఉద్యోగులను సన్మానించిన ప్రిన్సిపాల్ అనురాధ, ఉపాధ్యాయులు

రామాయంపేట, జూన్ 15: స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాలికల విద్యా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మంచిగా చదివి ఉద్యోగాల్లో స్థిరపడిన వారిని పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ, ఉపాధ్యాయురాళ్లు ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో విద్యా దినోత్సవం సందర్భంగా బాలికలకు అవగాహన కలించారు.

బడుల్లో సమస్యలు పరిష్కరించాలి: ఏఐఎస్ఎఫ్

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 15: ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దినాకర్ శనివారం ఎంఈవో నీలకంఠంకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పిస్తూ, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు అందించాలని కోరారు. జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలను వెంటనే మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

మల్కాజిగిరి ఎంపీ ఈటలకు సన్మానం



నిజాంపేట, జూన్ 15: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను నిజాంపేట జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్, బీజేపీ మండల నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శనివారం కలిశారు. అనంతరం ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో నరేందర్, సత్యనారాయణ, సుధాకర్, కాశీనాథ్, తిరుపతి, సిద్ధిరాంరెడ్డి, బాబు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.